

శ్రీ షిర్డీ సాయిబాబా



శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్ : గొర్తి సాయి సుబ్రహ్మణ్యం

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 05

సంచిక : 04

## నేపథ్యం : ధ్యానం - ధ్యేయం

ఆశ్వయుజ పౌర్ణమి

అక్టోబర్ 30, 2020

| శ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ విశ్వగురు చింతన వివరించిన వైనం<br>http://saimastersevatrust.org/Speeches/ContemplationOfViswaGurudu.mp3 |
|---|---|

కలడంబోధి, గలండు గాలి, గలడాకాశంబునన్, గుంభినిన్

గల, డగ్నిన్ దిశలం బగళ్ళ నిశలన్ ఖద్యోత చంద్రాత్మలం

గల, డోంకారముబునన్ త్రిమూర్తుల త్రిలింగవ్యక్తులం దంతటం

గల, డీశుండు గలండు, తండ్రి! వెదకంగా నేల నీ యా యెడన్ !

ఇందుగలడు, అందు లేడని, సందేహము వలదు ! చక్రి సర్వోప గతుండు !

ఎందెందు వెదకి చూసిన, అందందే గలడు ! దాన వాగ్రణి వింటే !



సద్గురు సుబ్బరామయ్య మహారాజ్ సమాధి

**చదువరులకు విజ్ఞప్తి: ఆడియో వినుటకు అండర్లైన్ చేసి వున్న ఆ సెక్షన్ టైటిల్స్ లను క్లిక్ చేయండి.**

# సంపాదకీయం

## ధ్యానం - ధ్యేయం

**ధ్యానం అంటే ఏమిటి?** దేనిని, ఎవరిని ధ్యానించాలి? ధ్యానాన్ని ఎందుకు అభ్యాసం చేయాలి? ధ్యానం కుదరడానికి ఎలా ప్రయత్నం చేయాలి? ధ్యానం చేయడానికి ఎదురయ్యే అవరోధాలు ఎలా గుర్తించి, అధిగమించాలి? ధ్యానం కుదరింది అని ఎలా తెలుస్తుంది? ఎవరికి తెలుస్తుంది?

ఎక్కువసేపు ధ్యానం చేయడం మన విద్యుక్త ధర్మ విధులను నిర్వహించడానికి అడ్డు రాదా ? మన తోటి వారితో వ్యవహరించడంలో మన కుటుంబ బాధ్యతలు నిర్వహించడంలో అసలు ధ్యానం చేయడం సాధ్యమా?

ఇహపర శ్రేయస్సు చేకూర్చే ధ్యాన పద్ధతిని, పై ప్రశ్నలకు సమాధానాలను మన సద్గురువులు బోధించి, ఆచరించి చూపిన మార్గాలను సంతరించుకుని ఈ సంచిక:


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## (1) ఉప్పు బొమ్మ - సముద్రం లోతు

శ్రీ రామకృష్ణ పరమహంస అనేవారు: “ఒక ఉప్పు బొమ్మ సముద్రం యొక్క లోతు కొలవడానికి సముద్రంలోనికి నడుచుకుంటూ వెళ్లి ప్రయత్నం చేసిందట”. కొంత దూరం వెళ్ళాక, ఇక ఉప్పు బొమ్మ ఎక్కడ ఉంటుంది? అది సముద్రపు నీటిలో (ఎక్కడ నుంచి వచ్చిందో, దేని వలన అది తయారయ్యిందో దానిలో) కరిగిపోయాక? ఇక (విశ్వ చైతన్య) సముద్రం నుండి అది భిన్నంగా (‘నేను’ అనే భావన) ఆ ఉప్పుకు ఉంటుందా?, సముద్రాన్ని వేరుగా చూస్తూ దాని లోతు గురించి అన్వేషించేందుకు?

మనం (ధ్యానాన్ని అభ్యసించే వాళ్ళం) ఉప్పు బొమ్మలం అయితే - ఎవరి గురించి ధ్యానం చేస్తున్నామో (ధ్యానింపబడే సద్గురువు - ధ్యేయం) సముద్రం! ఇంక ఎవరికి, ఎలా తెలుస్తుంది, ధ్యానం కుదురుతోందో లేదో అని? ధ్యానం కుదిరితే - సముద్రంలో మునిగిన మాట నిజమే అయితే - ఇక ధ్యానించే ఉప్పు బొమ్మ ఎక్కడ ఉంటుంది? మిగిలేది సముద్రమే! అనుభవమయ్యేది అభేధమైన చైతన్యమే, సత్ చిత్ ఆనందమే !

### దృక్ - దృశ్య భేధ వివర్జితాయ నమః

బాబా చెప్పిన **భేధమనే అడ్డుగోడ కూలద్రోయడం** అంటే - ధ్యానాన్ని అభ్యసించాలి అనుకునే ఉప్పు బొమ్మ సముద్రంలో మునిగి, కరిగి

పోవలసిందే! కాబట్టి మనం ఒక గంట, రెండు గంటలో ధ్యానం చేసాము, అనుకుంటున్నామంటే అది అసలు ధ్యానమే కాదు - "**గజస్నానమే**"!! (శ్రీ మాస్టరుగారి భోధామృతం, పేజి నెంబర్: 105).

బాబా ఇలా చెప్పారు: "ఆత్మజ్ఞానానికి నిరంతరం ధ్యానం అవసరం. ధ్యానం వలన మనస్సు స్థిరమవుతుంది. సర్వగతుడైన ఈశ్వరుని యందు మనస్సు నిలపడమే పరమార్థం. ఇది కుదరకపోతే నా ఆకృతిని నఖశిఖ పర్యంతము, అహర్నిశలు నీ మనసులో నిలుపుకో! నీ మనస్సు ఆ ఒక్క రూపాన్నే పొందుతుంది. ధ్యానించె నీవు, ధ్యానింపబడే నేను, ధ్యానం అనే క్రియా వేరుగా అనుభవమవ్వక, సర్వగతమైన చైతన్యమే అనుభవం అవుతుంది. అలా చేస్తే నీ స్థితి కూడా ఈ ప్రసాదం లాగా మధురమై, సర్వార్థసిద్ధి లభిస్తుంది" (శ్రీ సాయిలీలామృతం, పేజి-75).

మాస్టారు చెప్పారు: "మనము చేయవలసినదంతా మనకూ ఆ భగవంతుడికి మధ్యనున్న భేధమనే అడ్డుగోడ పడగొట్టడమే! ఎందుకంటే బలహీనతలు, వాసనలు అన్నీ మన అహాన్ని (ego) ఆధారం చేసుకునే ఉంటాయి. కాబట్టి అసలు ఇవన్నీ ఒక్కసారి పోతాయి - ఎలా? రాజు మరణిస్తే ఆయన ముగ్గురు భార్యలు (ఎందరు ఉంటే అందరూ) ఒక్కసారి ముండమోసినట్లు!" (ధ్యానయోగ సర్వస్వం, పేజీ-104).


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ఢగ్గాస్వామి

పేజి-92: “ఎంతగా మధ్యలో తెంపు (అంతరాయం) రాకుండా ఏకధారగా ఈ భావాన్ని నిలుపుతారో అంత త్వరగా గమ్యానికి దగ్గర అవుతాము”.

## (2) ఎలక్ట్రాన్ <-- “చక్రి” --> చైతన్యం

మనకు తెలిసిన అతి చిన్న సంఖ్య నుండి ఎంత పెద్ద సంఖ్యను వ్రాయాలన్నా, చెప్పాలన్నా దానిలో వాడేవి (ఉండేవి) కేవలం మనకు తెలిసిన ‘0’ నుండి ‘9’ వరకు ఉండే 10 సంకేతాలు (అంకెలు) మాత్రమే. ఉదాహరణకు 786 లో ఉండేవి (0-9), 156728706 లో ఉండేది అవే! వీటిని (0,1,2,3,...,9 అంకెలను) మూలపదార్థాలుగ వర్ణిస్తే, వీటి సమాహారమే అన్ని సంఖ్యల కూర్పుకు ఆధారం. వీటిని మన రసాయనిక శాస్త్రంలో మూలకాలుగా వర్ణించడం చూడవచ్చు (ఉపమానం-Analogy).

ఆధునిక విజ్ఞానశాస్త్రం (Science) ప్రకారం ఈ దృశ్యమాన జగత్తు మొత్తాన్ని 108 లేదా 118 మూలకాల (Chemical Elements) సమాహారంగా - కూర్పుగా గుర్తించారు. మనకు కనిపించే ఏ వస్తువైనా Periodic Table లో ఉండే ఈ 108 లేదా 118 మూల పదార్థాల Combination గా గుర్తించవచ్చని నిరూపించబడింది. వీటిని మనం Basic Ingredients of Matter గాను, ఈ Ingredients తో Different Reciepies గా ఈ

సృష్టిలోని అన్ని రకాల పదార్థాలు తయారయినట్టే అంగీకరించక తప్పదు. కొన్ని దశాబ్దాలు, లేక శతాబ్దాల తర్వాతయినా ఈ Basic Ingredients తో కాకుండా ఏదైనా ఇంకొక కొత్త Ingredient ను గుర్తిస్తే, దానిని వెంటనే కొత్త మూలవస్తువుగా గుర్తించి Periodic Table ను Update చేస్తారు. ఆ విధంగా 108 నుంచి, 2020 సంవత్సరం నాటికి 118 పదార్థాల జాబితా తయారయింది. కానీ విచిత్రమేమంటే ఈ 118 Permutations and Combinations గానే ఈ అనంతమైన పదార్థాలు సృష్టిలో నిర్మించబడినప్పటికీ, ఈ కనిపించే 118 మూలకాలలో, కనిపించని మూలకణాల నిర్మాణంలో మరో ఆసక్తికరమైన అంశం ఉంది. అదే విధంగా గణితంలో నూ. ‘0’ నుండి ‘9’ వరకు ఉన్న అంకెలను మూలకాలు గా పరిగణిస్తే, ‘0’ మరియు ‘1’ ఈ మూలకాలకు ఆధారమైన మూలకణాలు (ఎలక్ట్రాన్, న్యూట్రాన్లు) గా పరిగణించవచ్చు. ‘0’ మరియు ‘1’ ఆధారంగా ‘0-9’ అంకెలు, వాని తో అనంత శంఖ్యలు ఏర్పడినట్లు, ఈ (ఎలక్ట్రాన్, న్యూట్రాన్లు) మూలకణాలే అన్ని (118) మూలకాలకు, వాని ద్వారా ప్రకటమేయ్యే అనంత పదార్థాలకు ఆధారంగా గుర్తించవచ్చు.

ఈ క్రింది సారూప్యముతో మనం మరింతగా ఈ అనంత పదార్థాలకు - అద్భుత చైతన్యశక్తి కీ గల సంబందాన్ని గుర్తించగలము:


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## (3) శుద్ధచైతన్యం

న్యూట్రాన్ - ‘0’ - శూన్యం - పూర్ణం - (సముద్రపు) నీరు - చైతన్యశక్తి:

**నిర్గుణాయనమః, నిరాకారాయ నమః, నిశ్చలాయ నమః**

ఎలక్ట్రాన్ - ‘1’ - ఏకం - అనంతం - ఉప్పు - విశ్వచైతన్యం - ‘చక్రి’:

**సర్వాధారాయ నమః, విశ్వరూపాయ నమః, చంచలాయ నమ**

‘-1’ మరియు ‘+1’ లను ‘ఎలక్ట్రాన్’ మరియు ‘ప్రోటాన్లుగా’ చెప్పవచ్చు. అంటే అవి కేవలం ఒకే విద్యుదయస్కాంత తరంగ శక్తి యొక్క (ఋణా మరియు ధనా) ఆవేశ భేధము (రూపాంతరాలు) మాత్రమే!

‘1’ నుండి మిగిలిన అన్ని సంఖ్యలు ‘2’ (=1+1), ‘3’ (=1+1+1), ----, మరియు 9 (=1+1+1---+1) ఉత్పన్నమవుతాయి. అదేవిధంగా ఆ ‘0’ మరియు ‘1’ తో శూన్యం (1x0) నుంచి అనంతం (1/0) వరకు, స్తబ్దత (1x0) నుంచి అనిర్వచనీయత (1/0) దాకా నిరాకారం (నీరు / విద్యుదయస్కాంత తరంగ శక్తి) నుండి వివిధ ఆకారాలు (ఉప్పుబొమ్మలు - సమస్త దృశ్యాదృశ్య జగత్తు) దాకా, కనిపించని వాయువుల నుండి కనిపించే ప్రతి పదార్థమూ, దృశ్యమూ, శక్తి తరంగాలే! నిజానికి మూలకణాలు (ఎలక్ట్రాన్&ప్రోటాన్లు) రెండుగా కనిపిస్తున్నా నిజానికి అవి కూడా ఒకే ఒక

శక్తితరంగం యొక్క రూపాంతరాలేట!! ఆ శక్తితరంగం లేదా Energy లేదా మూలశక్తి లేదా ఆదిశక్తి లేదా GOD కు ఒక లక్షణం "చైతన్యం". నాణానికి ఒక ముఖం "శక్తి" అయితే మరొక ముఖం "చైతన్యం". ఈ విషయం మాస్టారు "ఏదినిజం?" లో వివరించడం వల్ల మనకు తెలుస్తుంది కానీ, ఆధునిక విజ్ఞానశాస్త్రాలు ఇంకా తెలుసుకొనలేదు. దీనికి సంబంధించిన కొన్ని వాక్యాలు **"ఏదినిజం?"** నుండి ఇక్కడ ఉటంకించ బడ్డాయి:

పేజీ-17: "అటు ఎలక్ట్రాన్, ప్రోటాన్ల వంటి అతి సూక్ష్మమైన వాటి నుంచి, అతి పెద్ద నక్షత్రాలు కోవలదాకా అన్నీ ఒకే పదార్ధంతో - అంటే శక్తి తరంగాలైన పరమాణువులతో - చేయబడి ఉన్నాయన్న సంగతి జ్ఞాపకం రాగానే ఎంతో ఆశ్చర్యంగానే ఉంటుంది. కానీ ఇలా తెలుసుకున్నంత మాత్రాన అన్వేషణ పూర్తికాదు. అలా చర్చించి అవగాహన చేసుకున్న సత్యాన్ని అనుష్టించి అనుభవగతం చేసుకోవాలి"

పేజీ-30: "సూత్రప్రాయంగా జడమని తలవబడే ఆ (రసాయనిక) పదార్థాలలో చైతన్యం నిద్రాణంగానైనా ఉండకపోతే అది జీవపదార్థంగా బహిర్గతం కావడం సాధ్యం కాదు"

పేజీ-31: "జడం అనబడే పదార్థాలలో చైతన్యం వున్నట్లు నిరూపించగల ఒకటి, రెండు విషయాలు ప్రస్తావించారు"

పేజీ-34: “ఆ శక్తికి చైతన్యం ఒక లక్షణం”

పేజీ-38: “ఈ సకల సృష్టిలో బ్రహ్మాండాలు నుండి పరమాణువులు, ఇంకా సూక్ష్మతర అంశాలు ఏ శక్తి యొక్క తరంగ సముదాయాలో, ఆ శక్తిని “దైవశక్తి” అన్నారు పూర్వులు, “దైవం” అన్నారు ఆస్తికులు”.

ఆ “ప్రాణశక్తి”, “దైవశక్తి”, “దైవం” లేక “చైతన్యాన్ని” ధ్యానిస్తే “నేను” అను ఉప్పుబొమ్మ సముద్రంలో దిగినట్లు - ఆ ప్రాణశక్తి అనుభవమవుతుంది! అట్టి అనుభూతి చెంది సర్వగతమైన చైతన్యమే తానై, తానుగా ఉన్నవారే మహాత్ములు. మనకు శ్రీ షిరిడి సాయిబాబా, వెంకయ్య స్వామి, శ్రీ మాష్టారు, శ్రీ సార్, శ్రీ దర్గా స్వామి మొ|| సద్గురు రూపాలలో లభ్యమైనారు.

మాస్టారు చెప్పారుట: **“ఆయన నిరంతరం మన వైపు చూస్తూ ఉంటే, మనం ఎక్కడో చూస్తూ ఉండడం అపచారం కదా!!”**

సార్ ఒకరోజు మాట్లాడుతూ కూర్చున్న చాప పుల్ల చూపిస్తూ అంతా ఆయనే ఉన్నారట. ఎలక్ట్రాన్ ల రూపంలో అన్ని వస్తువులలో ఆయనే చైతన్య రూపంలో ఉన్నారట. ఊరికే ఉండడం కాదు! ఎలక్ట్రాన్స్ రూపంలో అన్నీ తెలుసుకుంటూ, మనం మాట్లాడుకునేది వింటూ, మనం చేసేది చూస్తూ ఉన్నారట. ఎలక్ట్రాన్స్ కు అన్ని తెలుస్తూ ఉంటుంది, “చక్రి సర్వోపగతుండు” అన్నట్లు. చక్రి అనగా భ్రమణము చేయునది, తిరుగేది. చక్రము చేతి యందు

ధరించిన వాడిని చక్రి (విష్ణువు) అంటారు. ఎలక్ట్రాన్స్ అన్ని atoms లో తిరుగుతూ ('చక్రి'గా, విష్ణువుగా) అంతటా, అన్నింట్లో. అన్ని తెలుసుకుంటు ఉన్నాయి, కానీ మనకు తెలియటం లేదు! సద్గురుని సహాయంతో ధ్యానం అభ్యసిస్తూ, అభ్యసిస్తూ ధ్యేయాన్ని సాధించుటకే మానవ జన్మ అని తెలుపుతారు.

- సాయి శివ

## ఓం శ్రీ సాయిరాం

## సాయి శివ డైరీ నుండి సార్ సన్నిధి

### మూఢమతే !

వేణుగోపాల్ గారు వారి స్నేహితులు శ్రీ శంకరాచార్యుల గురించి అడిగారు అని చెప్పగా, శ్రీ సార్ "ఆయన గురించి నాకు తెలియదు." అని "ఆయన ఏం చేశారు? ఇప్పుడు ఎక్కడ తిరిగారు? అని కాదు. ఆయన చెప్పింది చేస్తూ తెలుసుకుంటుడటం కావాలి". "భజ గోవిందం, భజ గోవిందం, గోవిందం భజ మూఢమతే !" అన్నారు. అంటే వేణుగోపాల్ సార్, అంటే ఏమిటి సార్? మనం మూడులం ఎలా? అంటే శ్రీ సార్ చెప్పారు. "ఆయన (స్వామి, భగవంతుడు) అంతటా ఉన్నాడు. మాస్టారు ఒక ఆమెకు వెలుగు

రూపంలో శ్రీ సాయి మాస్టర్ నిలయంలో దర్శనం ఇచ్చి చెప్పినట్లు. కానీ మనం చూడలేక పోతున్నాము. తెలుసుకోలేక పోతున్నాము. కాబట్టి మనం మూఢమతులమే!" అంటూ వివరించారు.

**మనతో చైతన్య రూపులైన స్వామి :**

1-10, May 2003 లో గొలగమూడి లో ఉన్నప్పుడు ఒక రోజు బ్రహ్మంగారి మఠం నుండి అమ్మ, అన్నయ్య, నేను, సార్ తిరిగి వస్తున్నాము. ఉన్నట్టుండి సడన్ గా సార్ ఆగి వెనక్కి తిరిగి చూశారు. వెనుక ఉన్నామో లేదో, అని కాబోలు. ఆ తర్వాత ప్రక్కనే నేను ఉండడం చూసి, చూసినది ఆ విషయం చెప్పడానికే అన్నట్లు, వెంటనే ఇలా చెప్పడం మొదలుపెట్టారు. "సూర్యుడు, సూర్యకిరణాలు, వాటి వేడి, వెలుగు, మన చూడడం, చూసే కళ్ళు, వాటి ద్వారా చూసే ప్రాణశక్తీ, చూస్తున్నాను అని గమనించే సాక్షి చైతన్యం, అంతా ఆయనేనటయ్యా! మనకు అన్నీ వేరువేరుగా కనిపిస్తున్నాయి. అలానే భూమి, మట్టి, చూడడం, మనం చూస్తున్నాము అనే అనుభవం, ఆ సాక్షి చైతన్యం అంతా ఆయనేనట" అన్నారు.

**మరుపే-మరణం:**

28-06-2004

ఈ రోజు గొలగమూడి నుండి వచ్చాము. సార్ ఈ సారి బాగా మరి మరి చెప్పింది "మరుపే-మరణం", "మరుపే-మరణం". ఏమిటి మరిచిపోవడం ? ఆయన సర్వవ్యాపకుడు, అంతటా ఉన్నాడు. సర్వ సాక్షి- అంతటినీ, అన్నింటినీ - మన ఆలోచనలతో సహా గమనిస్తూ ఉన్నాడు. సర్వ కర్మ ఫల ప్రదాత - "అన్నింటినీ గమనించి, ఆ పనులు, మాటలకు ప్రతి ఆలోచనకు, మంచి కానీ, చెడు కానీ తగిన ఫలితాన్ని మనకు ఇస్తున్నాడు. మన అకౌంట్లో పడిపోతాయి. చెడు ఆలోచన వచ్చిందంటే - వెంటనే దానికి తగ్గ ఫలితం నిష్పక్షపాతంగా ప్రసాదిస్తాడు. What you sow, that you reap - ఏ విత్తనం నాటితే అదే ప్రతిఫలం వస్తుంది. బెండకాయ నాటితే, బీరకాయ ఎలా వస్తుంది? అలాగే చెడు ఆలోచనలు వస్తే వెంటనే అది రికార్డు అయ్యి (మనం టెలిఫోన్ నెంబర్ నొక్కగానే అది display లో లేదా స్క్రీన్ మీద పడుతున్నట్లుగా) దానికి తగిన ఫలితం, ఆ విత్తనానికి తగినది, మనకు ప్రసాదించబడుతుంది. ఈ విషయం మర్చిపోవడం మరణం. ఎందుకంటే అది మరిచిపోయి ఏవేవో ఆలోచనలు తెచ్చుకొని దానివల్ల వాటి ఫలితాలను అనుభవించడానికి జనన-మరణ చక్రంలో పరిభ్రమిస్తూ ఉంటాము. దీనిని బాగా గుర్తించి మననం చేసి ఆలోచిస్తే, మళ్ళీ, మళ్ళీ

మరుపే-మరణం అన్నదానిని గుర్తొస్తుంటే, గుర్తుంటే ఇంక మనసు, శరీరాలతో తప్పుడు పనులు చేయము" అని చెప్పారు.

### ఇది సాగడానికి : కాలం ఇచ్చి మనసు నిలపడం

సార్ కాలము ఇచ్చి, ఆ కాలం లో మనసులో ఆలోచనలు రాకుండా ఉండాలని, అసలు ఏ ఆలోచనలు వస్తున్నాయో గమనించాలని, డైరీ మాష్టారు వ్రాయమన్నారని చెప్పారు. ఇలా ఒక వారం వ్రాసి తీసుకువెళ్లగా, మాస్టర్ చెప్పింది: "వివేక-వైరాగ్యాలతో వీటిలో అవసరం లేనివి తొలగించుకో". సార్ కొట్టు ఎత్తివేయడం, వడ్డీ వ్యాపారం మానడం, పశువులను పక్కింటి వారికి ఇచ్చేసి ఎంతో కొంత డబ్బులు ఇమ్మని, కుడిత తొట్టి బోర్లించడం - ఇది వివేకం అంటే !

ఇంతలో ఒకరు వివేకం అంటే "నిత్యానిత్య వివేకం, ఏది శాశ్వతం కాదు, ఏది శాశ్వతం అనేది చెప్పారు" అని అంటే, సార్ ఇలా అన్నారు: "సార్! ఆ విషయం అందరికీ తెలుసు, ఈ జగత్తు అశాశ్వతమని చిన్న పిల్లవాడికి కూడా తెలుసు. ఈ బిల్డింగ్ అవి ఎప్పుడో ఒకప్పుడు కూలిపోతాయని. కానీ ఏం మార్పు వచ్చింది మనలో. అది కాదు.

ఇప్పుడు **మన ధ్యేయం "మనస్సును నిలపడం".** మనిషికి లక్ష్యం ఉండాలి. ఏ ఆలోచనలు లేకుండా మనస్సును ప్రశాంతంగా చేయాలని.

ఇప్పుడు కూర్చున్నాం. కానీ కొంతసేపటికి మనసు ఏదో ఒక దాని మీదకు పరుగులు తోలుతుంది. అప్పుడల్లా మన మనసు దేని మీదకు పోతోందో మొదట గమనించాలి. తర్వాత దాని గురించి ఆలోచించి తొలగించుకోవాలి. దాని వల్ల కలిగే నష్టాలు అవి విచారించి మనకు ఆ విషయం ఎంతవరకు అవసరమో తెలుసుకోవాలి" అని చెప్పారు.

శ్రీ సార్ "మొదటి మూడు సంవత్సరాలు ఎప్పుడు టైం అయిపోతుందా! అని చూసుకునే వారట. తర్వాత ఇంక అసలు ప్రపంచం తెలియకుండా అలా మనసు నిలబడి పోయేదట.

## గట్టి ప్రయత్నం :

అట్టి (గట్టి) ప్రయత్నం అవసరం అని తెలిపారు. సత్సంగం అయినా అందరూ కలసి కూడా అలా చేయవచ్చు. అప్పుడు కానీ అసలు ఎవరికి వారికి, వారిలో ఏ ఏ డిఫెక్ట్స్ ఉన్నాయి ? అనేది తెలియదు. మన మనస్సు ఏ విషయాల మీదకు వెళ్తుంది ? మనకు వేటి పట్ల వ్యామోహం? ఏ బలహీనతలు ఉన్నాయో తెలియదు. ఇలా చేస్తుంటే తెలుస్తుంది. తర్వాత తొలగించుకోవచ్చు అన్నారు.

ఎన్నో జన్మల పుణ్యఫలం వలన మానవ జన్మ వస్తుంది. ఇంకా ఎంతో పుణ్యం ఇంకా ఎంతో పుణ్యం ఉంటే పురుషజన్మ వస్తుందని, ఇంకా ఎన్నో

జన్మల పుణ్యం వల్ల సద్గురువు దొరుకుతారు అని చెప్పారు. అటువంటిది అన్నీ లభించి కూడా వేరే ఆలోచనలతో, ఆయన విశ్వవ్యాప్తకత్వం మొదలగునవి మరిచిపోయి మరుపుతో మరణం చెందడం ఎంత పొరపాటు ? అన్నారు.

ఆయన మనకు చేస్తున్నది గుర్తిస్తూ, గుర్తుంచుకుంటూ, కృతజ్ఞతలు తెలుపుకుంటూ రోజూ మననం చేయాలి. ప్రతిరోజు ఆయన మనకు చేసిన వన్నీ స్మరించాలి లేకుంటే అడవిగాచిన వెన్నెల అయిపోతాయి అని ముగించారు.

## ఆలోచనల వలయం నుండి బయటపడటం ఎలా ?

11-07-2004

ఈరోజు మధ్యాహ్నం సార్ ఇంటి వెనకాల కూర్చొని మాట్లాడిన విషయాలలో కొన్ని (అచ్చుట ప్రసాద్ గారూ నేను, రవి అన్నయ్య ఉన్నాము):

1) నిత్యం కొంత సమయం ఆలోచనలు లేకుండా కూర్చునేందుకు aim పెట్టుకొని కూర్చొని -వచ్చే ఆలోచనలు డైరీ వ్రాయాలి.

2) వర్క్ గురించి వచ్చే ఆలోచనలు పరవాలేదు. మంచిదే.

3) ధ్యానానికి కానీ, పూజకు కానీ కూర్చునే ముందు కొంచం చక్కర చీమలకు పెట్టి కుర్చోంటే మనసు ఆనందంగా ఉంటుంది. (వాటిల్లో ఉండే

ఆత్మే మనలోనూ ఉంది. అవి సంతోషించడం వల్ల మనక్కూడా ఆనందం గా ఉంటుంది.

4) ప్రయాణాలు అప్పుడైనా పూజ మొ|| కుదరకపోతే, ఆ టైం కి కనీసం ఒక పదిహేను నిమిషాలు క్లుప్తంగా నైన చేస్తే, ఆ టైం అలవాటు తప్పి పోకుండా ఉంటుంది.

5) వయసులో ఉండే వారు తప్పకుండా ఆసనాలు వేయాలి లేకుంటే చాలా చెడ్డ చేస్తుంది.

సార్ కుస్తీ పహిల్వాన్లల వద్ద నేర్చుకున్నారట. దండాలు, బస్కీలు అన్ని బాగా చేసేవారట ! 50 సంవత్సరాల వయసులో గుళ్ళో, వెంకయ్య స్వామి సమాధి మందిరంలో శీర్షాసనం మొ|| చేసేవారట.

రవి అన్నయ్య ఆలోచనలు పిచ్చి పిచ్చివి వస్తున్నాయి సార్ అని అడిగితే సార్ పై విషయాలు చెప్పారు. “రోజు దైవానికి టైం ఇచ్చి చేయాలి. కొన్ని నెలలు, సంవత్సరాలు పట్టవచ్చు. నాకు మూడు సంవత్సరాలు పట్టింది. “ “పనిచేస్తూ ఉండాలి. ఏం చేస్తాం ! పని లేకపోతే (ఆలోచనలు) వస్తాయి. కాబట్టి ఏదో ఒక పని చేస్తుండాలి” అన్నారు. మాస్టారికి చెప్పుకో మన్నారు. నన్ను రోజూ ఆసనాలు వేస్తున్నావా? అని అడిగి పై విషయాలు కొన్ని

చెప్పారు. మాస్టర్ చెప్పారట "**ఆయన నిరంతర మన వైపు చూస్తూ ఉంటే మనం ఎక్కడో చూస్తూ ఉండటం అవసరం కదా అపచారం కదా**" అని.

<u>**జంతు సంస్కారలను తొలగించుకొనుటకు:**</u>

14-08-04

ఈరోజు సత్సంగంలో సార్ ప్రత్యేకించి జంతు సంస్కారాన్ని చంపుటకు నొక్కి నొక్కి చెప్పినవి. శరీరం కండిషన్ లో ఉంటే మాత్రమే స్వామి మనకు ఇచ్చిన పనిని క్షుణ్ణంగా చేయగలం.

❖ స్వామి మనకు ఇచ్చిన పని చేయడం వేరు, క్షుణ్ణంగా చేయడం వేరు. పొయ్యేవాళ్లను పోనిచ్చేదే కడయ్యా అనే వరకు తెచ్చుకోకూడదు. అంటే తప్పు చేయవద్దని చెప్పాక, మరలా చేయకూడదు.

❖ **శరీరం కండిషన్లో ఉండాలంటే** గురువు ఆజ్ఞ అయిన ఆహారమే satiety center కు తగలకుండా చూసుకోవాలి. satiety center కు తగిలితే నేను ఆ రోజు పూజ యాంత్రికము లాంఛనప్రాయం గానే చేయాలి. గంట కొట్టినట్లే ఉంటుంది, మనసు పోతుంది.

❖ **ఆయన ఇచ్చిన పనిని క్షుణ్ణంగా చేయాలంటే** శరీరం, మనస్సు కండిషన్లో ఉంచుకుంటేనే చేయగలం. దీన్ని గుర్తుంచుకుని ఆహారంలోనూ, విహారంలోనూ తిన్న దానికి తగ్గ పనికే పోవాలి. లేకుంటే కుదరదు.

- ❖ మనం స్వామి మనకు ఇచ్చిన పనిని చేయడం కోసం ఉన్నాము గానీ లేకుంటే ఈ జంతు సంస్కారాల తోనే చనిపోవటానికా? స్వామి పనిని నిర్లక్ష్యం చేసిన వారందరినీ స్వామి ఎలా కళ్ళు మొ|| పోగొట్టి తరిమేశారో. అలా పోయే వాళ్ళను పోనిచ్చేదే కదా! అనుటకు కాదు.
- ❖ కఠోర నియమపాలన వీడు చేయగలడు, చేస్తాడు అన్నవాణ్ణే స్వామి ప్రపంచంలో ఎక్కడున్నా దగ్గరకు తీస్తారు. లేకుంటే పోయేవాళ్ళను..
- ❖ స్వామి ఆదేశానుసారం తిని, మనసును కంట్రోల్ లో ఉంచుకొని వెళితేనే పరవశం వచ్చేలా పూజ చేయగలం. యోగాయ నమః అంటే "స్వామి బరువైన మొద్దును తేలిక చేసింది, బండి, రోశిరెడ్డి కుమారుని 40 అడుగుల గుంటలో పడి కాపాడినది, ఖండయోగం, ఇతరుల రోగాన్ని తన శరీరం పైకి తీసుకోవటం, విరిగిన రాళ్లను అతికించడం - ఇలా ఎన్నైనా స్మరించ వచ్చు.

## మాయ తొలగే మార్గం:

4-10-2009

ఎన్నాళ్ళు ఆయన సమాధి రుద్దినా ఏం ప్రయోజనం? అది చేస్తున్నా ఈ ముండ (అంటే మనస్సు) ఎటో పోయి ఉంటుంది. మనుషుల్లో కి పోకుండా

ఆయన సేవ చేస్తే అప్పుడు ఆయన మాయ తొలగిస్తారు. ఏ సేవైనా చేసేటప్పుడు మనసులో అన్యమైన ఆలోచనలూ ఉండరాదు. మనకు వాసుదేవానంద సరస్వతి స్వామికి చెప్పినట్లు చెప్తాడా! మనకు మూటుంటే (అంటే గట్టి పుణ్యం) ఉంటే చెప్తాడు. అన్నింటికీ పుణ్యమే ప్రధానం. పుణ్యం ఉంటే ఆచరణయోగ్యం అయ్యేట్లు చేస్తుంది. లేకుంటే ఈ పాప కర్మ ఎంతసేపటికీ మనసును వెనక్కు లాగుతూ ఉంటుంది. పుణ్యానికి: మన టైం అంతా pull-up చేసుకొని ఆయనకు మనసు - కాలము ఇస్తుంటే అదే పుణ్యం. అలా అని ఆయన మనకిచ్చిన పని తుంగలో తొక్కి "ఓం నారాయణ - ఆదినారాయణ" అంటే పోరా ముండాకొడకా చెప్పింది చేయవు అంటారు. స్నానం టైంలో, దొడ్డికి పోయేటప్పుడు, తినేప్పుడు, పండ్లు తోమేప్పుడు, దోవన నడుస్తున్నప్పుడు పట్టుదలగా చేస్తుంటే, సిన్సియర్గా చేస్తుంటే ఆయన కృప కలుగుతుంది".

# శ్రీ సుబ్బరామయ్య సార్ లేఖలు

## శ్రీ సార్ లెటర్స్

“ఏకం సత్ - విప్రాః బహుధా వదంతి”








శ్రీ మాష్టారు, శ్రీ సార్ చెప్పిన వివిధ భోధలు : "Live in the present moment", "కర్మసుకౌశలం", "అనన్య చింతన", "శరణాగతి", "తత్వ చింతన"; వీటి ఆచరణాత్మక సమన్వయం ఈ క్రింది లెటర్స్ లో చూడవచ్చు.

24-04-2000

Golagamudi

Dear Siva,

చివరగా ఒక మాట వ్రాసావు. ఒక్కొక్కప్పుడు మనసు సాయి మీద ఉంటుంది. మరొకప్పుడు ఎక్కడో ఉంటుంది అని వ్రాసావు. నిజమే అనేక వేల కోట్ల జన్మల నుండి సంప్రాప్తమైనదే మన మెదడు. దానిని తన కోతి గంతుల నుండి అరికట్టడం చాలా కష్టమే. అయితే వీలు కానిది మాత్రం కాదు. దానినే బాబా శ్రద్ధ, సబూరి అన్నారు. అసలీ మనసు యొక్క చంచల స్వభావాన్ని అరికట్టాలి అనే శ్రద్ద ఉండాలట మాస్టారు చెబుతారు. "శ్రద్ధ అనేది అనుక్షణము ఉండవలసిన జాగ్రత్త అంటారు". మనసులో ఇతర ఆలోచనలు వస్తే అది మానసిక వ్యభిచారమని భావించాలట. చేయవలసిన యోచన గాక మనస్సు దానంతట అది ఎక్కడకో వెళ్లి ఆలోచించటమే

    



వ్యభిచారం అన్నారు. శ్రద్ధ అనే దాన్ని బాబాకు సమర్పించడమంటే చాలా గొప్ప విషయం.

మనసును ఎప్పుడు కూడా ఖాళీగా వదలకూడదు. నిరంతరం పనిలో నిమగ్నం చేయమంటారు. పనిలేని మనసే సర్వ అనర్థాలకు మూలమంటారు. పనిచేస్తూ మనసు మాత్రం పిచ్చిగా యోచిస్తుంటుంది అది తప్పు. మనసు పనిలో నిమగ్నమవాలట. దానిని త్రికరణ శుద్ధి అన్నారు. (1) శరీరంతో పని చేయడం (2) నోటితో దైవ నామం చెప్పడం (3) మనస్సుతో ఆ పని ఎలా చేయాలో యోచిస్తుండడం. వేరే తలంపు రాకూడదు.

పనిలేనప్పుడు విశ్రాంతి కోరినప్పుడు "ఈ చూడబడే దంతా కలసి నేను" అన్న బాబా వాక్యాన్ని విశ్లేషిస్తుండు. మంచి మేత దొరుకుతుంది మనస్సుకు ఎలా?

సూర్యుణ్ణి చూచాము - సూర్యుడు, సూర్య కిరణములు, అందులోని వెలుగు, అందులోని వేడి, వీటి ద్వారా చూడబడే వస్తువులు, వస్తువులు చూచుటకు ఉపకరించే కన్నులు, కన్నులలోని ప్రాణశక్తి, నేను చూస్తున్నాను అని తెలిసే ఎరుక – ఇవన్నీ బాబానే అయితే నేను వేరు ఈ జగత్తు వేరు అనే భావనే

అడ్డుగోడ. దాన్ని కూలదోయడం ఎలా బాబా! అదెలాగో నాకు నేర్పించకూడదా అని అడుగుతుండు.

అలాగే దోవన నడుస్తున్నాము. భూమి, దానిపై కనిపించే దుమ్ము, పేడ అన్నీ ఆయనే. ఈ శరీరం కూడా ఆయనే, శరీరం చుట్టు ఉన్న గాలి ఆయనే. శరీరాన్నినడిపించే ప్రాణశక్తి ఆయనే. నడుస్తున్నట్లు తెలుసుకొనే ఎరుక గూడా ఆయనే. అంతా ఆయనే ఐనా నేను అనే పరిమిత భావమే అడ్డుగోడ. దీన్ని కూల ద్రోయ మన్నావే అది ఎలా బాబా అని అడుగు.

స్నానం చేస్తున్నాము - ఈ నీరు బాబానే, మనం నిలుచునేందుకు ఆధారమైన భూమి ఆయనే. ఆయనకు ఆయన చేతిని కదిలిస్తూ హాయిని ఇప్పిస్తూ హాయిని అనుభవించుచున్నట్లు తెలుసుకుంటున్న ఎరుక ఆయనే కానీ నేను అనే పరిమిత భావమే అడ్డుగోడ. దీనినీ కూలద్రోయడం ఎలా అని అడుగు.

ఇదే విధంగా అన్నం తినేటప్పుడు, నీళ్ళు త్రాగేటప్పుడు, పనిలేని విశ్రాంతి సమయాలలోను నీవు చూచే ప్రతి వస్తువు వంక నవ్యనూతనంగా చూడమంటూరు మాస్టర్. నాకు అడ్డుగోడను కూలద్రోసే technique చేత

గాకున్న ఇలా వ్రాయడం మాత్రం కొద్దిగా వచ్చు. అడ్డుగోడను ఎప్పుడు కూలద్రోయిస్తారో, అది శ్రీ స్వామివారి పని.

శ్రద్ధతో - చదువు లేనప్పుడు మనసు విశ్రాంతి కోరినప్పుడు – ఎక్కడో ఆలోచించకుండా చూచిన ప్రతి వస్తువులోను విశ్లేషించి బాబాను చూస్తుంటే అది కూడా ధ్యానమే అవుతుంది. ధ్యానమంటే కళ్ళు మూసుకొని కూర్చోవడమే కాదు.

ఆశీస్సులతో

పె. సుబ్బరామయ్య

********* సద్గురు దేవా శరణం శరణం *********

## 24-11-2003 న సాయిశివ కి : సైంటిస్టులది మానవజాతికి లౌకిక సుఖాల కోసం స్వయంకృషా ? లేక ఆధ్యాత్మిక పరిపూర్ణతకు స్వధర్మాచరణా ?

ఓం

గొలగమూడి

24-11-2003

Dear Siva !

సైంటిస్టులు స్వయంకృషితో మానవజాతికి లౌకిక సుఖాలిచ్చారా? లేక వారి స్వధర్మాన్ని నిర్దుష్టంగా చేయడం వలన ఆధ్యాత్మిక పరిపూర్ణులయ్యారా?

ఒక్క విషయం... వారు ఆధ్యాత్మిక పరిపూర్ణులు కాలేదు.

స్వధర్మాన్ని నిర్దుష్టంగా చేయాలంటే స్వయంకృషి అవసరం గదా. అహంకారం సంపూర్ణంగా దగ్ధమయ్యేవరకూ స్వయంకృషి ఉంటుంది. అహంకారం పూర్తిగా నాశనమయ్యాక ఇక తానేది చేసినా, అది పరమాత్మ ఈ శరీరం ద్వారా అలా ఆడుతున్నాడు అంటాడు. ఆ వ్యక్తి అనడం కాదు, అసలు జరిగేదే అది.

స్వయంకృషి అంతా అహంకారం చంపేందుకే ! సర్వస్యశరణాగతి చేసేందుకే. అప్పుడే వారు చేసిన కృషి నిష్కామకర్మ అవుతుంది. కృషి చేస్తూ మనసు చలించకుండా ఇంకా ఇంకా పట్టుదల కలిగి పనిచేశారు. గనుకనే మానవజాతికి సేవ చేసి చెప్పలేనంత పుణ్యమార్జించారు. ఇట్టి మహనీయులు వారి పుణ్యఫలం వలన కొద్ది పాటి సాధనతోనే దైవాన్ని చేరుకుంటారు. Maximum one birth తోటి జన్మరాహిత్యం చేసుకోగలుగుతారు.

స్వయంకృషి విపరీతంగా ఉంటే స్వధర్మం నిర్దుష్టంగా చేయగలుగుతారు. స్వధర్మం, నిర్దుష్టంగా చేస్తూ అహంకారం రానివ్వకుండా చూచుకుంటే అది

సర్వస్య శరణాగతి. దాని ద్వారా దైవాన్ని చేరుతారు. గనుక స్వయంకృషి - స్వధర్మ నిర్వహణ - వేరుగా కనిపించినా రెండూ ఒకటే. వీటిని చక్కగా ఆచరిస్తే పరమాత్మ సర్వస్యశరణాగతి చేయిస్తాడు. అప్పుడు ఇక నేను చేస్తున్నాను అనేది పూర్తిగా పోతుంది. పరమాత్మ చేయించింది చేస్తాడు. ఆయన నడిపించినట్లు నడుస్తాడు. దీనికి ఉదాహరణే శ్రీ వాసుదేవానంద సరస్వతీ స్వామి వారు. తల్లి బలవంతం మీద లడ్డుముక్క తినబోతే అది గొంతులో ఇరుక్కుంటుంది. చెంపలేసుకుంటే బయటకొచ్చేసింది. స్త్రీల పునర్వివాహం గూర్చి వ్రాయబోతే శ్రీ దత్త ప్రభువు వ్రాయనివ్వరు. అహంకారం పూర్తిగా నశించి సర్వస్యశరణాగతి చేయాలి. అది వారే చేయిస్తారు. స్వయంకృషి, స్వధర్మ నిర్వహణ top గా ఆచరిస్తే ఆ పరమాత్మ మనలను తన ఒడిలోకి తీసుకుంటారు.

శ్రీ స్వామి వారి ఆశీస్సులు సదా నీకుండాలని ప్రార్థిస్తూ

మీ

పెసల సుబ్బరామయ్య

--------- సద్గురు దేవా శరణం శరణం ---------

ఓం

## భగవంతుని సృష్టి లో ప్రతి అంశము ఎంతటి చిత్రమో గుర్తించమని తెలుపుతున్నారు:

గొలగమూడి

20-05-07

డియర్ శివ !

నిద్రలేస్తూనే పాస్ కి వెళ్లి వచ్చి మొదటి టైం భగవంతుని స్మరణకు వినియోగించు. స్నానపానాలు అక్కర లేదు. తర్వాత పూజ చేసుకో. భగవంతుడు ఎంత గొప్పవాడో బాగా భావన చేయి. ప్రతి అంశాన్ని తీసుకొని అలాంటి అంశాన్ని సృష్టించిన పరమాత్మకు మనం మన హృదయంలో ఎంత గొప్ప పూజ్య భావం ఉంచుకొని ఉంచుకొన్నామో తెలిపేదే పూజ.

ఒక్క రక్త నాళం తీసుకుంటే తీసుకుంటే వెంట్రుక అంత పరిణామంలో లోపల కొనావరకు రంధ్రముందట. ఆ రంధ్రములో ప్లాస్మా, అందులో ఎర్ర రక్త కణములు, తెల్ల రక్త కణములు ప్రవహిస్తున్నాయట. రక్తకేశనాళికలో అవి ముడత పడి, ప్రవహిస్తూ పోయి జీవకణంలో అవి విచ్చుకుంటాయట. ఇదంతా ఎంత చిత్రమో చూడు ?

అలాగే కిడ్నీల ఫంక్షన్ చాలా చిత్రంగా ఉంటుంది. ఇలాంటి చిత్ర విచిత్రమైన విషయాలను సృష్టి చేసిన పరమాత్మను, వారి శక్తి సామర్ధ్యములను తల వంచి నమస్కరిస్తూ హృదయంలో పూజ్య భావం కలిగి ఉంటున్నాము. అదే పూజ. రోజు కొక్క అంశాన్ని యోచించినా అదే పూజ. యాంత్రిక లాంఛన ప్రాయము కానీ పూజ.

శ్రీ స్వామివారి ఆశీస్సులు మీకు ఉండాలని ప్రార్థిస్తూ

పె. సుబ్బరామయ్య

భగవంతుని పట్ల కృతజ్ఞత తెలిపే విధం శ్రీ సార్ మాటల్లో

ఓం

గొలగమూడి

08-08-03

డియర్ శివ !

నీ లెటర్ చేరింది. చాలా సంతోషము. నీకు వీలున్నప్పుడు భగవంతుడు నీకు చేసిన ఉపకారాలన్నీ ఒక నోట్స్ లో వ్రాసి పెట్టు. ఈ ఉపకారములకు మనం వారికి కృతజ్ఞులమై ఉండాలి. మొదటిది ఈ శరీరం మనది కాదు. ఆ దైవమే పంచభూతాలతో ఈ శరీరం ఏర్పరిచి అందులో చైతన్య రూపునిగా ఉండి ఇంత పని చేస్తున్నాడు. మనకంటే కొన్ని కోట్ల మంది ఎంతో క్రింది

స్థాయిలో ఉన్నారు. ఆరోగ్యం విషయంలోనూ, ఆర్థిక విషయంలోనూ, నైపుణ్యాల విషయంలోనూ హీన స్థాయిలో ఉన్నారు. మనలను అంతటి ఉత్తమ స్థాయిలో ఉంచినందుకు మొదట మనం వారికి నిత్యం కృతజ్ఞతలు తెలిపి, వారు మనకు ఇచ్చిన పనిని క్షుణ్ణంగా ఎవ్వరూ చేయలేనంతగా చేయాలనే దీక్షా బద్ధులమై ఉండాలి. ఆ దీక్షే మనలను సత్యం, ధర్మం, సంపన్నత్వం, సాధారణత్వం, సద్గురుదేవ చేయిస్తుంది. శరణాగతి సంపూర్ణంగా చేస్తే సర్వం వారే చేస్తారు.

ఆశీస్సులతో

పెసల సుబ్బరామయ్య

**-------- సద్గురు దేవా శరణం శరణం-----------**

శ్రీ సార్ నిరంతర స్మరణ - ధ్యానం చేసే మార్గం వివరిస్తున్నారు:

డియర్ వెంకటేశ్వరరావు,

నిరంతర స్మరణ వివరించమన్నారు. శ్రీ స్వామివారి దయ వుంటే చాలా సులభము. లేకుంటే చాలా కష్టమే.

మొదట మన విద్యుక్త ధర్మాలు పోను మిగిలిన time లో స్మరించ గలగాలి. ఉదాహరణకు స్నానం చేస్తున్నాము. ఈ నీటి రూపంలోనూ తమరే. ఈ చెంబు, స్నానం చేసే ఈ శరీరము, నీటిలోని వేడి, స్నానం చేసే ప్రాణశక్తి,

చేస్తున్నాను అనే ఎరుక అన్నీ మీరై ఉండి కూడా నేను వేరు అనే భావం ఉంది. ఇది మిమ్ములను నుండి నన్ను వేరు చేస్తుంది. దీనిని నశింపజేయు ప్రభువు అనుకోవడం. మరొకసారి సబ్బు, సబ్బు పెట్టి, బాత్రూం, బాత్రూం కప్ అందులోని వెలుతురు. ఆ వెలుగు నిచ్చే సూర్యుడు, అందులో నుండి వచ్చే కిరణాలు, వాటిలోని వెలుగు, వేడి వాటిని స్పర్శించే ఈ చర్మము, చర్మములోని ప్రాణశక్తి, వేడి ఉందని తెలిపే ఎరుక ఇవన్నీ నీ వల్లనే. నీ రూపాలే కానీ నేను పరిమితం అన్న భావనే నన్ను తమ నుండి వేరు చేస్తుంది. ఈ భావాన్ని నశింపజేయు ప్రభూ అని చెప్పుకోవడం, స్నానం పూర్తయితే ఈ భావాలే తప్ప గతాన్ని గురించి కానీ భవిష్యత్తును గూర్చి గాని తలంపులు రాకుండా జాగ్రత్త వహించడం. మొదట మొదట ఆ స్మరణ తెగ్గి ఆలోచనలు వస్తాయి కానీ సాధించాలి అనే పట్టుదలను కేవలం శ్రద్ధతో (వట్టి శ్రద్ధ కాదు. without a trace of impurity) చేస్తే వారి దయ వలన కొన్నాళ్ళకు చక్కగా చేయగలుగుతాము. దొడ్డికి పోతాము అప్పుడు అంతే, ఆహారం తినేటప్పుడు అంతే. దోవన నడుస్తున్నాము అప్పుడు అలానే చేస్తూ ఉండాలి. General గా Past మరియు future తలంపులతో కాలం జరిగిపోతుంది. అది సాధిస్తే తర్వాత విద్యుక్త ధర్మాలలో కూడా వస్తుంది. మనం చేసే పని శ్రీస్వామి వారు మనకు అప్పగించిన పని. గనుక దానిని

సాధ్యమైనంత క్షుణ్ణంగా చక్కగా వారి మెప్పు పొందే అంతగా చేయాలి. క్లాసులో చక్కగా చెప్పాలంటే బాగా ప్రిపేర్ కావాలి. వెనుకబడిన విద్యార్థులకు కూడా అర్థమయ్యేంత చక్కగా చెప్పాలి. అప్పుడు స్మరణ జరగకున్నా, ఇది వారి పని దీనిని అతి శ్రద్ధతో నిర్వహించాలి అనే భావం హృదయంలో నిండి ఉండి ప్రేమతో పాఠాలు చెప్పగలుగుతాము. తీరిక వేళల్లో విద్యార్థులతో శ్రీ స్వామివారి దివ్య లీలలు చెప్పి వారికి శ్రీ స్వామి వారి నుండి అనుభవం పొందే విధంగా మనం వారికి సహాయం చేయడం.

ఒక్క క్షణం కూడా లౌకికమైన కబుర్లలో, సినిమాల కబుర్లలో, పేపర్. రాజకీయాలలో ఇతరులను విమర్శించడంలో గడపకుండా past and future తలంపులు లేకుండా Live at the present లో గడుపుతుండాలి. నిత్యం భావయుక్తమైన పూజ చేయాలి. యాంత్రిక లాంఛనప్రాయమైన పూజ వల్ల మనకు సత్ఫలితాలురావు. నీ సందేహాలు రాస్తే మరొక లెటర్ రాస్తాను. నీ Ph.D ఎలా ఉంది. లెటర్ రాయి.

**--------- సద్గురు దేవా శరణం శరణం-------------**


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

| | | |
|---|---|---|
| 1 | అవధూత లీల – (భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి జీవిత చరిత్ర) | 40 రూ॥ |
| 2 | అవధూత లీల (ఇంగ్లీషు) Avadhuta Leela in English | 30 రూ॥ |
| 3 | అవధూత లీల (తమిళం) Avadhuta Leela in Tamil | 50 రూ॥ |
| 4 | అవధూత బోధామృతం - శ్రీ స్వామివారి బోధలు | 15 రూ॥ |
| 5 | శ్రీ స్వామి సన్నిధి - శ్రీ స్వామి వారితో వారి సేవకుల అనుభవాలు | 15 రూ॥ |
| 6 | భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి (ఇంగ్లీషు, చిన్నది) Bhagavan Sri Venkayya Swami(small) | 5 రూ॥ |
| 7 | శ్రీ వెంకయ్యస్వామి (తమిళం, చిన్నది) Sri Venkayya Swami in Tamil (Small Book) | 5 రూ॥ |
| 8 | గురుస్తుతి | 7 రూ॥ |
| 9 | చూచి నేర్చుకో | 8 రూ॥ |
| 10 | శ్రీ మాష్టారుగారి బోధామృతం (నాకు తెలిసిన మాష్టారు(1,2భాగములు)-శ్రీ మాష్టారి మంచిమాట) | 40 రూ॥ |
| 11 | శ్రీ ధునివాలాదాదా చరిత్ర | 15 రూ॥ |
| 12 | శ్రీ శివనేశన్ స్వామీజీ దివ్యచరితము | 12 రూ॥ |
| 13 | శ్రీ బూర్లె రంగన్నబాబుగారి దివ్యచరితము | 8 రూ॥ |
| 14 | శ్రీమాధవదాసుగారి దివ్యచరిత్ర | 4 రూ॥ |
| 15 | శ్రీ పూండీ స్వామి వారి దివ్యచరిత్ర | 15 రూ॥ |
| 16 | శ్రీ ఉగ్ర దర్గాస్వామి వారి దివ్యచరిత్ర | 5 రూ॥ |
| 17 | శ్రీ సరోపా గారి జీవిత చరిత్ర | 2 రూ॥ |
| 18 | వార్తాలాపము | 150 రూ॥ |
| 19 | దైవం మానవ రూపేణ (దర్గాస్వామి చరిత్ర) | 30 రూ॥ |
| 20 | శ్రీ చాందపల్లిబాబా గారి దివ్యలీలలు | 7 రూ॥ |
| 21 | శ్రీ వెంకయ్యస్వామి ఆరతులు | 5 రూ॥ |
| 22. | శ్రీ శ్రీ శ్రీ వల్లి మస్తాన్‌బాబా గారి దివ్యలీలలు | 4 రూ॥ |

## 1 రూపాయి పుస్తకములు

1. శ్రీ వెంకయ్యస్వామి పూజ
2. శ్రీ స్వామివారి భజన పాటలు
3. నమ్మలేని నిప్పు నిజాలు
4. నమ్మినవారికి సొమ్ము - నమ్మకుంటే దుమ్ము
5. స్మృతిమాత్ర ప్రసన్నాయ నమః
6. స్మృతి రహిత ప్రసన్నాయ నమః
7. సర్వ సమర్థుడు
8. వెన్నెలపూలు – శ్రీ వెంకయ్యస్వామి దివ్యత్వం
9. దివ్యలీలలు
10. బోధ యజ్ఞాయనమః
11. ధర్మమూర్తి
12. పిలిచిన పలికే దైవం
13. శ్రీ స్వామికృప
14. మౌనబోధ
15. వాళ్ళు వుండేదాన్ని ఇక్కడ కదయ్యా మనమిుండేది!
16. స్వామి అనుగ్రహము
17. మాష్టరుగారి సత్సంగము
18. అమృత వాక్కులు
19. మృత్యువుపై భువన విజయము
20. శ్రీ భరద్వాజగారితో భక్తుల అనుభవాలు
21. శుద్ధ చైతన్యమే తానైన పూజ్య
 శ్రీ భరద్వాజ మాష్టారు గారు
22. శ్రీ మాష్టరు చూపిన సాయి మార్గం
23. శ్రీ దర్గాస్వామి వారి చరిత్ర – 2వ భాగము
24. శివుని ఆజ్ఞ
25. శ్రీ మాయి అమ్మ
26. శ్రీ కృష్ణయ్య స్వామి దివ్య చరిత్ర